
# పరిష్కారం ఇదే

సి. జయలలిత



''హాయ్ శశీ! బాగున్నావా? భలే కలిశాంగదా! అబ్బ! ఎన్నాళ్లయిందో నిన్ను చూసి.''

ఎవరో పిలవటంతో ఉలిక్కిపడి, వెనక్కి తిరిగిచూసిన శశికి, ట్రాఫిక్‌నుకూడా లెక్కచేయకుండా కళ్లప్పగించి చూసేవాళ్ళని పట్టించుకోకుండా తనవైపు దాదాపు పరిగెత్తుకొచ్చి ప్రశ్నల వర్షం కురిపిస్తున్న కష్టమనుచూసి ఆశ్చర్యంతో నోట మాట రాక నిలబడిపోయింది.

''ఏమిటీ, మర్చిపోయావా నన్ను, ఇన్నాళ్ళ తర్వాత కలుసుకుంటే ఎలా ఉండాలి అసలు, చూడండి బావగారూ?''

అంతదాకా వీళ్లనే చూస్తూఉన్న సుధాకర్ ఆ అమ్మాయి తననే పల్కరించటంతో కొంచెం తికమకపడ్డాడు. ఆ అమ్మాయి చొరవకు కొద్దిగా ఆశ్చర్యపడ్డాడుకూడా.

''ఎంత చెడ్డా ఫ్రెండునుకదా, తప్పే నంటారా?'' ఈ లోకంలోకి వచ్చాడు సుధాకర్.

''ఔనండి మీ రన్నది నిజమే. ఏం శశీ పదండి అలా నడుస్తూ మాట్లాడుకుందాం'' ముందుకు దారి తీశాడు సుధాకర్.

''మర్చిపోలేదుకాని ఇక్కడ ఇలా కన్పించటంతో ఆశ్చర్యపోయాను అంతే. అవునూ ఇక్కడెందుకున్నావు'' నెమ్మదిగా అడిగింది శశి.

''రమ్మని పిలవాల్సిందిపోయి, ఇక్కడున్నావు! ఎందుకు? ఇలా అడగటం భావ్యమేనా! పైగా పెళ్లికికూడా పిలవలేదు — ఘోర తప్పిదం. క్షమించరాని నేరం.''

ముందు నడుస్తున్న సుధాకర్‌కి మాటలు వినిపించి నవ్వు వచ్చింది.

''సరే. నాకు అర్జంటు పని ఉంది. మర్చిపోతానేమో'' శశి దగ్గరగా వచ్చి భుజంమీద చేతులేస్తూ అన్నాడు సుధాకర్.

ఉలిక్కిపడింది శశి.

నవ్వి అన్నాడు సుధాకర్. ''అంత బెస్టు ఫ్రెండులా ఉంది — మరి పెళ్లికి వచ్చినట్లు లేదే —''

''రాలేదు తనకి పిలుకాలేదు'' అబద్ధం తను అసలు వెడ్డింగ్‌కార్డు ఇవ్వలేదు. లేదు ఇంకా అక్కడ ఉంటే సంబాషణ పెరుగుతుందని వచ్చేశాను''

అందుకే అడిగాడు సుధాకర్.

''మీ ఫ్రెండు విషయం చెప్తే, ఎంతో సంతోషిస్తావు అనుకున్నాను.''

''బావుంది, ఫ్రెండు కలవటం మామూలే. కలిసిన ఫ్రెండు పిలవటం మామూలే. ఇందులో అంత సంతోషం నానుంచి దాచటమెందుకు. నాకు తెలియకూడనిదా, మనమధ్య రహస్యంగా ఉంచాల్సిందేనా?''

ఒక్కసారి అతని కళ్లలోకి సూటిగా చూసి, తల దించుకొని అంది. శశి, ''నేను మీనుంచి దాచాలనుకోలేదు ఏదీ. నెమ్మదిమీద నేనే అన్నీ తెలియజేయాలనుకున్నాడు సమయం రాలేదని— ఆగాను. ఇప్పుడు సుషమతో స్నేహం సాగిస్తే— రాకపోకల్లో, మాటల సందర్భంలోనే, మీకు నా విషయం తెలుస్తుంది అలా తెలిస్తే ఎంత ప్రమాదమో అని భయపడ్డాను మీ మీద నమ్మకం లేకకాదు నాఅదృష్టం మీదనాకే నమ్మకంలేదు అందుకే సుషమనుదూరంగా ఉంచదలిచాను'' కాసేపాగి అంది శశి.

''నేను చదువుకునే రోజుల్లో నాకు ఒకతనితో పరిచయం ఏర్పడింది— అతన్ని కలుసుకోవడానికి నాకు సహాయపడింది సుషమ ఎప్పుడతన్ని కలవాలన్నా సుషమ సాయమే తీసుకునేదాన్ని— పెళ్లికూడా చేసుకొనదలిచాను. కాని అందరిలాగే అతనూ పెళ్లిమాట ఎత్తితే మళ్లీ కస్పించకుండా మాయమయ్యాడు అలాంటి వాడితో స్నేహం చేసినందుకు నన్ను నేను నిందించుకున్నాను ఆతరువాత కొద్ది రోజులకే మన పెళ్లి నిశ్చయమయింది''

ఊపిరి బిగపట్టి అంతాచెప్పి, నెమ్మదిగా అంది శశి— ''పేరు అనవసరం అని చెప్పలేదు. చెప్పనా?''

''అక్కరలేదు'' అతని కంఠంలో దృఢత్వం చూసి చలించింది శశి.

ఆలోచించాడు సుధాకర్.

వోదార్పు వాక్యాలు, అనునయ వాక్యాలు ఎన్నిచెప్పినా, తన మనసులో శశి స్థానం ఏ మాత్రం మారలేదని, మారదని చెప్పినా, తప్పు చేశానన్నా భావం, తప్పిపోదు మనసు నుంచి తానేదో ద్రోహం చేసినట్లు ఫీలవు

స్తా, మరోసారి కల్సుకుందాం'' సుషమ పిలుస్తున్నా వినిపించుకోకుండా, గబగబా నడిచి సుధాకర్ ప్రక్కకి వచ్చింది.

"అదేమిటి ? అప్పుడే అయిపోయాయా కబుర్లు – ఇంకెంతసేపు ఇలా గడుస్తుందో అనుకున్నా –అన్నట్లు ఇంటికి పిలిచావా'',

"ఆఁ ఎంతసేపు మాట్లాడుకున్నా తరగని కబుర్లు ఉంటూనే ఉంటాయి. అందుకని ఇంటికి పిలవలేదు పిలవచ్చు లెండి, ఇక్కడేగా ఉండేది – మళ్లీ కలవ కుండానే ఉంటామా'' సంభాషణ అపు చేస్తున్నట్లుగా అంది శశి.

* * *

వసంతా ముగించుకొని, చేతులు తుడుచు కొని, బయటికి వస్తున్న శశి, పడక్కుర్చీలో పడుకొని నవ్వుకుంటున్న సుధాకర్‌ని చూస్తూ అడిగింది.

"ఏమిటి ? మీలో మీరే నవ్వుకుంటు న్నారూ''

"ఏంలేదు—అదే మీ ఫ్రెండు, రోడ్డు మీద పలకరించటం, ఆ చొరవ చూసి''

"అదా'' ముఖం చిట్లించింది శశి.

"మొత్తానికి భలే తమాషా అయినపిల్ల సుమా'' పడక్కుర్చీ లోంచి లేస్తూ అన్నాడు సుధాకర్.

"ఇక్కడే ఉంటుంది గాబోలు ఇంక సుషమ—అవును ● పెళ్ళయి భర్తతో వచ్చినది ఇంక ఇక్కడ ఉండక ఎక్కడుం టుంది ? కాని తమ స్నేహం త్రుంచేయ టమా, మావటమా ? ఒకవేళ స్నేహం పొడిగించి రాకపోకలు సాగిస్తే – అమ్మో – ముందు ముందు ఏమవుతుందీ – పోనీ ఆపేద్దాం అంటే ఎలా ?'' తనలోతాను ఆలోచిస్తూ టేబిలు ముందరున్న కుర్చీలో కూర్చుంది శశి.

"ఏమిటి ఆలోచన. మీ ఫ్రెండు గురించే, ఇక మీరిద్దరూ కలిస్తే నన్ను

సుషమ [illegible] ఆకతాయిపిల్ల. చంచల మైన మనస్సు. పెళ్ళి నిశ్చయమయిపోయిన దగ్గర్నుంచి తమ స్నేహం త్రుంచేసే ప్రయత్నాల్లోనే ఉంది తను. ఇందుకు కారణం – కేవలం సుషమా ? తనకు ఉన్నభయంకాదూ ?''

"ప్చ్'' నిట్టూర్చింది శశి.

"ఏమిటి స్నేహితురాలి విరహం భరించ లేకున్నానా ?''

నవ్వి లేచింది శశి.

* * *

"ఇవాళ మీ ఫ్రెండు కన్పించింది.''

"ఉహూ'' ఏ మాత్రం ఆసక్తి లేని ఆ ప్రవర్తనచూసి కొద్దిగా ఆశ్చర్యపడ్డాడు సుధాకర్.

"వాళ్ళ ఇంటి అడ్రస్ ఇచ్చి రమ్మంది మనల్నోసారి''

"అహ'' మామూలుగా అంది శశి.

సుషమ ప్రస్తావన వచ్చినప్పుడల్లా శశిలో మార్పు గమనిస్తూనే ఉన్నాడు. సుధాకర్.

"ఏమయి ఉంటుందబ్బా కారణం'' ఎంత ఆలోచించినా అంతుబట్టలేదు అతనికి.

మొన్నొకసారి అంతే. బట్టలకొట్లో చీరలు చూస్తున్న శశి, సుషమ షాప్‌లోకి రావటంచూసి గబగబా యివతలికి వచ్చేసింది. కాని సుషమ ఒదలలేదు. "హాయ్ శశీ, బట్టలు ఖరీదు చేయటానికి వచ్చావా? అయిపోయిందా వెళ్ళుతున్నావు?'' అడగనే అడిగింది.

"లేదులే మరోసారి వద్దామని, వస్తాము ఇంకా చాలా పనుంది బయట.''

చిన్నబుచ్చుకొని చూస్తున్న సుషమను చూసి, బయటకు వచ్చాక అడిగాడు తను.

"అదేమిటి శశీ, పాపం తనేమనుకుం టుంది''

"ఏమిటో నాకు మాట్లాడాలనిపించ చాల్సిన పనముంది''

"అయితే ఎప్పుడు వెళ్దాం''

"వెళ్దాంలెండి, తొందరేముంది. ఒక ఊళ్ళో ఉండేవాళ్ళమేగా ఎప్పుడయినా వెళ్ళొచ్చు.'' లోపలికి వెళ్ళబోయింది శశి.

* * *

సుషమది ఎంత చంచల మయిన స్వభావం అయినా తమ ప్రాణ స్నేహానికి అడ్డు రాలేదు. సుషమ గురించి సుధాకర్ పట్ల తనకు భయంలేదు. సుధాకర్ మనసు తనకు తెల్సు. సుషమ పెళ్ళయ్యాక మార కుండా ఉంటుందా ? చిన్నతనపు చిలిపి చేష్టలు పెళ్లి అయ్యాక మానివేసే ఉంటుంది. అలాగని స్నేహం సాగిస్తే, పాత వ్యక్తులు కలిస్తే, పాత సంగతులు వెలికి రాకుండా ఉంటాయా ? అప్పుడు – ఏ మగవాడయినా, తన భార్య పూర్తిగా తన సొత్తు అనే అనుకుంటాడు. ఎంత మంచి మనసున్నా. ఇలాంటివి తేలిగ్గా తీసి పారవేసే హృదయ వైశాల్యం ఎందరిలో ఉంటుంది ? అతన్ని మభ్య పరచాలని తనకు లేదు. ఎన్నిసార్లు చెప్పాలని ప్రయత్నించ లేదు ఎప్పటికయినా చెప్పేతీరాలి – తన మనసులో భారం మోయలేదు.

ఆలోచిస్తూనే పన్లు ముగించుకొని, సుధాకర్ వద్దకు వచ్చింది శశి.

"పన్లన్నీ అయినట్లేనా'' సాలోచనగా అడిగాడు సుధాకర్.

"ఆఁ ఏం'' నవ్వుతూ అతని ప్రక్కగా వచ్చి కూర్చుంటూ అంది శశి.

"నే నొకటి అనుగుతాను చెప్తావా?''

"ఏమిటది?'' భయపడుతూనే అడిగింది.

"స్నేహితురాలు కనిపిస్తే పల్క రించటం, పల్కరించక పోవటం నీ ఇష్టం అనుకో, కాని తన ప్రస్తావన వచ్చినా, తను ఎదురైనా, నీలో ఏదో మార్పు నాకు గోచరిస్తోంది. ఎందుకీ మార్పు ఏమిటది తుంది. ఆ భావాన్ని, గతాన్ని పూర్తిగా తొలగించాలంటే పరిష్కారం ఇదే.

"చూడు శశి, నేనూ నీకు ఒకటి చెప్పాలి. అది నాకు ఉషకు ఉన్న స్నేహం దాదాపు మాది ఇంతేననుకో. పెళ్లి దాకా కూడా వచ్చాం. నా కంటే బాగా, డబ్బు, హోదా ఉన్న వరుడు దొరకగానే, తనని మర్చిపొమ్మంది. అలాంటి చంచల స్వభావిని నమ్మినందుకు నేను పశ్చాత్తాప పడ్డాను గతాన్ని మర్చిపోవాలని ప్రయత్నిం చాను. మరి నాది మాత్రం తప్పుకాదా, ఎందుకు చెప్పలేదంటావేమో, సరైన సమయం కోసమే నేనూ ఎదురు చూస్తు న్నాను. నన్ను క్షమించు శశీ.''

ఏంచేస్తాడోనని ఆతృతగా ఎదురు చూస్తున్న శశికి, ఇలా తన తప్పు కూడా ఒప్పుకోవడంతో, అనుకోని సంతోషం కల్గింది. అతను బాధపడకూడదని "ఇందులో మీరు చేసిందేముందండీ, మన భవిష్యత్తు ఏమిటో తెలియనప్పుడు అలా ప్రవర్తింధాం, నాకు ముందు జీవితంలో, మీరు, మీ ముందు జీవితంలో నేను తటస్థ పడతామని తెలిస్తే ఇలా జరిగేది కాదు. అది ఒక పీడకలలా మర్చిపోవాలి అంతే. నిజంగా మీ లాంటి సహృదయులు, నాకు భర్తగా దొరకటం నా అదృష్టం'' మనస్ఫూర్తిగా అంది శశి.

"మరి నీ లాంటి క్షమా హృదయం నాకు లభ్యం అవటం నా అదృష్టంకాదూ'' చిలిపిగా అంటున్న సుధాకర్‌ని చూసి, అందంగా సిగ్గుపడింది శశి. మనసులో ఇన్నాళ్లు రగులుతున్న బాధ తీరిపోగా.

ఆ క్షణంలో శశికి – సుధాకర్‌కి అనేక కాలేజి డ్రామాల్లో ఉత్తమ నటుడిగా బహుతుమ అందిన విషయం గుర్తు రాలేదు.